క్లుప్తంగా

పసుపు ఉత్పత్తిదారుల సంఘం సందర్శన



జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న పసుపు ఉత్పత్తిదారుల సంఘాన్ని మార్క్‌ఫెడ్ చైర్మన్, ఇఫ్కో డైరెక్టర్ మార గంగారెడ్డి సోమవారం సందర్శించారు. జేఎంకేపీఎం ప్రధాన డైరెక్టర్ తిరుపతిరెడ్డి ఎంఎస్ఎంఈ ద్వారా మంజూరైన పసుపు యూనిట్‌ను గురించి వివరించారు. పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘానికి తనవంతు సహకారం అందజేస్తానని గంగారెడ్డి తెలిపారు. గంగారెడ్డి, పెర్కిట్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామ శివారులో సోమవారం పోలీసులు వాహనాల తనికీ చేపట్టారు. ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో సిబ్బంది పలు వాహనాలను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించారు. ఎస్సై మాట్లాడుతూ.. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానా తప్పదని హెచ్చరించారు. ఏఎస్సై వెంకట్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలకేంద్రంలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఈసందర్భంగా 30 వాహనాలను తనిఖీ చేసి, పలువురికి జరిమానా విధించారు. అనంతరం ఎస్సై యాదగిరిగౌడ్ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఏఎస్సైలు దయాళ్‌సింగ్, రమేష్‌బాబు, హెచ్‌సీ, కానిస్టేబుళ్లు ఉన్నారు.

ఆన్‌లైన్ నమోదు పూర్తి



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలాలకు చెందిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఆన్‌లైన్ నమోదు పూర్తయినట్లు ఎంపీవో సుబ్రమణ్యం సోమవారం తెలిపారు. 8,675 పత్రాలు విజయవంతంగా కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేసినట్లు పేర్కొన్నారు. గత వారం రోజులుగా 19 గ్రామాలకు చెందిన సమగ్ర కుటుంబ సర్వే పత్రాలను ఆన్‌లైన్ చేసినట్లు వివరించారు.

వర్గీకరణ తర్వాతే ఉద్యోగాల భర్తీ చేపట్టాలి

నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణ పూర్తయిన తర్వాతే ఉద్యోగాల భర్తీ చేపట్టాలనిఎమ్మార్పీఎస్ నాయకులు నాంపల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 341లో ఉప వర్గీకరణ చేయరాదని ఎక్కడా లేదని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందని, సామాజిక న్యాయాన్ని కోరుకోలేని వారు అంబేడ్కర్ వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. సుప్రీం తీర్పును అందరూ గౌరవించాలన్నారు. రాష్ట్రంలో సబ్బండ కులాల కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ దేశంలో అనేక కుల సంఘాలకు ఆదర్శం అన్నారు. ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో మాదిగలకు న్యాయం చేస్తామని మాట ఇచ్చి, ఇంతవరకు అమలు చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పుడైనా వర్గీకరణ జరిగే వరకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉండాలని వర్గీకరణ జరిగిన తర్వాతనే ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సల్లూరి శ్రీనివాస్ పోశెట్టి గణేష్ రవి సాయిలు రాజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పాఠశాల స్థాయి క్రీడాపోటీలను సోమవారం నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం శంకర్, పీడీ సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

4న ధర్నా చౌక్‌లో సంఘీభావ సభ

సుభాష్‌నగర్: నగరంలోని ధర్నా చౌక్‌లో ఈనెల 4న బంగ్లాదేశ్ హిందువుల రక్షణ కోసం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంఘీభావ సభను నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రతినిధులు, హిందూ ప్రచార కార్యకర్తలు, ఆలయాలపై దాడులను ప్రతి హిందువు ఖండించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సభకు హిందువులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నగరంలో నేడు 'అర్బన్ డే'





ఖలీల్‌వాడీలోని కోర్టు చౌరస్తాలో ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాల అలంకరణ.. గాంధీచౌక్‌లోని నెహ్రూపార్కు వద్ద..

- బల్దియా ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహణ
- మెప్మా ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

నిజామాబాద్ సిటీ: ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం కార్పొరేషన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 'అర్బన్ డే' సందర్భంగా ఉదయం 7 గంటలకు కంఠేశ్వర్ చౌరస్తా నుంచి కోర్టు చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించనున్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తారు. మెప్మా ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు వివిధ స్టాల్స్ నిర్వహిస్తారు. సాయంత్రం వీధి విక్రయదారులకు బ్యాంక్ అధికారులు చెక్కులు అందిస్తారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యక్రమాలకు మేయర్ దండు నీతు కిరణ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొననున్నారు.

విద్యుత్‌కాంతులీనుతున్న జంక్షన్‌లు

నగరంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, జంక్షన్‌లను అధికారులు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఎన్టీఆర్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా, వినాయక్‌నగర్‌లోని అమరవీరుల పార్కు, అంబేడ్కర్ చౌరస్తా, నెహ్రూపార్కు విద్యుద్దీపాల కాంతులతో ఆకట్టుకుంటున్నాయి.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన వారోత్సవాలు' నిర్వహించనున్నట్లు నగర అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో ఉదయం 11.30 గంటలకు, సాయంత్రం 5 గంటలకు విజయోత్సవ సభలు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాలాచారి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్ పాలనపై రైతుల్లో సంతృప్తి



సమావేశంలో మాట్లాడుతున్న కాటిపల్లి నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి: ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేయని అభివృద్ధి పనులను ఏడాది కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసి చూపారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించేవిధంగా కృషి చేస్తామని నగేష్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నర్సయ్య, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, న్యాస రాజేశ్వర్, పెద్దోల్ల శ్రీనివాస్, షాదుల్లా, ఇబ్రహీం, శ్రీనివాస్‌గౌడ్, పులి వెంకటేశ్వర రావు, మురళి, రాజు, వేణు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, పిల్లలపై దాడులను అరికట్టాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

నిజామాబాద్ సిటీ: దేశంలో మహిళలు, పిల్లలపై పెరుగుతున్న హింస, భౌతిక దాడులను అరికట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. ఈమేరకు వారు సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళలపై అన్ని రకాల వివక్ష, హింసను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం, మహారాష్ట్రలో నాలుగేళ్ల చిన్నారులపై అత్యాచారం, యూపీలో నర్సుపై అత్యాచారం, హత్య, అసోంలో అమ్మాయిపై సామూహిక అత్యాచారం వంటి ఘటనలు మహిళలకు అభద్రతాభావం కలిగించేవిధంగా ఉన్నాయని పేర్కొన్నారు. సంఘ ప్రతినిధులు స్వర్ణ, సునీత, రేణుక, రాధిక, సుమలత, పుష్ప, సరిత, సరస్వతి పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై వేధింపులు ఆపాలి



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

నిజామాబాద్ సిటీ: జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులు పెరిగాయని, వెంటనే వాటిని ఆపాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు తక్కువ వేతనం, ఎక్కువ పని భారంగా మారిందన్నారు. తక్కువ వేతనంలో కూడా కోతలు విధించటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వేధింపులు మానుకోకపోతే తగిన పోరాటాలకు కార్మికులు సిద్ధపడాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. నాయకులు లక్ష్మమ్మ, పోశెట్టి, పద్మక్క, గంగాధర్, రాజేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

ఇందల్వాయి: ఇందల్వాయి కేజీబీవీలో ఖాళీగా ఉన్న సోషల్ టీచర్, ప్రధాన వంట మనిషి పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి వర్ష ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ టీచర్ పోస్టుకు ఎంఏ, బీఈడీ అర్హతతోపాటు రెండేళ్ల బోధన అనుభవం ఉండాలన్నారు. ఎంపికైన వారికి రూ. 18వేల వేతనం ఉంటుందని తెలిపారు. వంట మనిషి పోస్టుకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి, 30 ఏళ్ల వయసు పైనబడిన వారు అర్హులన్నారు. రూ. 9,750 జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తి మహిళా అభ్యర్థులు గురువారం సాయంత్రంలోపు ఇందల్వాయి కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రిజర్వేషన్లు రూపుమాపాలనే కుట్ర



నిజామాబాద్ నాగారం: భవిష్యత్‌లో రిజర్వేషన్లు రూపుమాపాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని, అలాంటి పార్టీలకు బుద్ధి చెప్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలల సింహగర్జన విజయవంతం అయినందుకు, సహకరించిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎస్సీ వర్గీకరణ కానివ్వమన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాల నాయకులు, మాల ఎమ్మెల్యేల దిష్టిబొమ్మలను తగలబెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. నాయకులు నీరడి లక్ష్మణ్, కేశ్‌పల్లి రవి, భీంరావ్ గైక్వాడ్, లక్ష్మణ్, సక్కి విజయ్ కుమార్, రాజేందర్, ప్రభంజన్, చంద్రశేఖర్, సుంకరి మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కంజర్ గురుకులంలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

- అదనపు కలెక్టర్ అంకిత్
- కంజర్ గురుకుల పాఠశాల తనిఖీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని, నిత్యావసర సరుకులు, కూరగాయలు తాజాగా ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ అంకిత్ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని కంజర్ శివారులోగల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సోమవారం ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా వంటశాల, డైనింగ్ హాల్, భోజనం, బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంకిత్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆహారం కలుషితం కాకుండా చూసుకోవాలని, ముఖ్యంగా వంటశాల, కూరగాయలు, సరుకులు, బియ్యం నిల్వ ఉంచే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. గురుకులాల ఆర్‌సీవో సత్యనాథ్‌రెడ్డి, తహసీల్దార్ రామేశ్వర్, ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీవో కిరణ్‌కుమార్, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: మండలంలోని కొట్టాలపల్లి ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ మాలతి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సిబ్బందికి సూచించారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని ఎమ్మార్సీలో సోమవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, వంట పాత్రల నిర్వహణ, వంట గది శుభ్రత, వంటలో ఉపయోగించే ఆహార పదార్థాలు నిల్వ ఉంచే పద్ధతులను వారికి అధికారులు తెలిపారు. పలు సూచనలు, సలహాలు అందించారు. ఎంఈవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్‌ఎం సురేందర్ రెడ్డి, మురళి, ఎండీఎం నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



వేడుకల్లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పాఠశాల నిర్వాహకులు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని నిర్మల హృదయ పాఠశాలలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయసంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో పుస్తక పఠనం అలవాటు చేయడానికి ఈ వారోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అలాగే విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణ ఆకట్టుకున్నారు. పాఠశాల కార్యదర్శి నిర్మల, హెచ్‌ఎం సరిత, అసిస్టెంట్ లైబ్రేరియన్ తారకం పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

నిజామాబాద్ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, వెంటనే హామీలను నెరవేర్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభలను నిర్వహిస్తుందని, అయితే ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేరలేదన్నారు. రైతులు పండించిన అన్ని రకాల ఉత్పత్తులకు రూ.500 బోనస్ ధర ఇవ్వాల్సిందేనన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12వేలు అందించాలన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ ఇంకా జరగలేదని విమర్శించారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుంటే ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి వస్తారని హెచ్చరించారు. నాయకులు రమా, రమేష్ బాబు, వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, వెంకటేష్, గంగాధర్ పాల్గొన్నారు.

సింహగర్జన విజయవంతంపై హర్షం

నిజామాబాద్‌నాగారం: మాలల సింహగర్జన సభ విజయవంతం కావడంపై టీం కన్వీనర్ ఆలుక కిషన్, రాష్ట్ర కోకన్వీనర్ ఎడ్ల నాగరాజు, అంగరి ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని మాల ఉద్యోగులు , మేధావులు , విద్యార్థులు, కుల సంఘాల ప్రతినిధులు సభకు హాజరై విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇదేవిధంగా ఐక్యతతో ముందుకు వెళదామన్నారు. కలిసి పోరాటాలు చేస్తే ఏ సమస్య అయిన పరిష్కారం అవుతుందన్నారు. మాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఉదయకుమార్, దేవిదాస్, ఆనంపల్లి ఎల్లయ్య, వినయ్, దయాసాగర్, తదితరులున్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,000	వెండి(కిలో)	93,500
22 క్యారెట్స్	72,890		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
జీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 అమరన్(తెలుగు)-10.25
భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35
రోటీ కపడా రొమాన్స్ - 4.30 10.30

స్క్రీన్-3 మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30
ఇష్క్(తెలుగు)-1.30
రోటీ కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 అమరన్ (తెలుగు) - 12.00 , 7.00, 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05

స్క్రీన్-2 మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10
కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-తెలుగు-3.50

స్క్రీన్-3 ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25
ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45
భైరతి రణగల్(తెలుగు)-4.30
లక్కీ భాస్కర్(తెలుగు)-7.25
జీబ్రా(తెలుగు)- 10.40

స్క్రీన్ -4 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-(తెలుగు)-10.05
రోటీ కపడా రొమాన్స్ (తెలుగు)-1.00,7.15
ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15
భైరతి రణగల్(తెలుగు)-10.30

లలితామహల్ భైరతి రణగల్(తెలుగు)

దేవి జీబ్రా(తెలుగు)-11.15,6.15
మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15

నటరాజ్ అమరన్ (తెలుగు)

విజయ్ ఇష్క్ (తెలుగు)

సంక్షిప్తం


అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

నిజామాబాద్‌నాగారం: నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్–2024 గవర్నమెంట్ పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగాయి. ఇందులో విజయ్ హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేశ్ లాంగ్ జంప్‌లో రజత పతకం, స్రవంతి 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, మధుబాబు డిస్కస్‌త్రోలో కాంస్యపతకం దక్కించుకున్నారు. ఈసందర్భంగ సోమవారం విజయ్ హైస్కూల్ పీఈటీలను పాఠశాల యజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

వ్యాసరచన పోటీల్లో..

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని నిత్యశ్రీ మండలస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు హెచ్‌ఎం నరేష్ తెలిపారు. ఇటీవల విద్యార్థులకు 'ప్రజాపాలనా విజయోత్సవాలు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా నిత్యశ్రీ ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. విద్యార్థినిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మాధవిలత తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థినులు దీప, మహిత, సంహిత, నేహను సోమవారం ప్రిన్సిపాల్ అభినందించారు. ఉపాధ్యాయులు, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

మానవత సదన్ పిల్లలకు దుప్పట్ల పంపిణీ



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవత సదన్ పిల్లలకు సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రతిభ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. వైద్యులు ప్రతిభ, మోతీలాల్ జాదవ్, సదన్ కేర్‌టేకర్ అందె రమేష్, అకౌంటెంట్ సంధ్యారాణి, సిబ్బంది మంజుల, సంధ్య, గంగమణి, కోచ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీకి వీడ్కోలు

నిజామాబాద్ రూరల్: బీఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డికి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు పాల్గొని శ్రీనివాస్‌ను సన్మానించారు. నాయకులు నక్కల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి వైద్యసహాయం

ఇందల్వాయి: ఇందల్వాయి గిరిజన గురుకుల విద్యార్థిని కళ్యాణి సోమవారం అస్వస్థతకు గురైంది. అక్కడే ఉన్న బీఆర్ఎస్ గురుకుల బాట కమిటీ సభ్యులు రాజారాం యాదవ్ వెంటనే స్పందించి ఆమెను ప్రైవేటు వాహనంలో ఆస్పత్రికి తరలించి వైద్య సహాయం అందించారు. తల్లిదండ్రులకు సమాచారం అందించి వారితో తిరిగి ఇంటికి పంపించినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శివాజీ నగర్‌లో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నూతన ప్రిన్సిపాల్ యాదగిరి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి ఐటీఐ నేర్చుకుంటే రాబోయే రోజుల్లో ఉద్యోగాలు చేసుకోవచ్చన్నారు. చెడు వ్యసనాలకు బానిస అవకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు.

విజయ్ విద్యార్థులకు పురస్కారాలు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ యోగాసన చాంపియన్‌షిప్ పోటీల్లో విజయ్ హైస్కూల్ విద్యార్థి సాయితేజ అండర్–14 బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి జట్టు చాంపియన్‌షిప్ అందుకున్నారు. అలాగే హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన శ్రీత్యాగరాయ గాన సభలో విజయ్ హైస్కూల్ విద్యార్థిని భవన్య పాల్గొని నాట్యగణపతి పురస్కారాన్ని అందుకుంది. ఈసందర్భంగా వారిని సోమవారం పాఠశాల కార్యదర్శి అమృతలత అభినందించారు.

గడుగును సన్మానించిన నాయకులు

నిజామాబాద్ సిటీ: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌ను సోమవారం జిల్లాకేంద్రంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. మాజీ కార్పొరేటర్ పంచరెడ్డి సురేష్, నాయకులు భాగారెడ్డి, బొబ్బిలి నర్సయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

6నుంచి సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వార్షికోత్సవం

మోపాల్: నగరశివారులోని వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వార్షికోత్సవాలు ఈనె 6 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో రెండు రోజులపాటు ప్రత్యేక పూజాకార్యక్రమాలు, మహా అన్నప్రసాద వితరణ, కళాభారతి బృందతో భజన కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరైన వేడుకలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

గాలి కాలుష్యాన్ని నియంత్రించాలి

నిజామాబాద్‌అర్బన్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ మొక్కల్ని పెంచుతూ గాలి కాలుష్యాన్ని నియంత్రించాలని నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ డిస్ట్రిక్ నోడల్ ఆఫీసర్ వినీత్‌రెడ్డి అన్నారు. జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినం సందర్భంగా సోమవారం ఆయన దుబ్బ జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన సదస్సు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఘనపూర్ వెంకటేశ్వర్లు, వెంకటేష్, శ్రీనివాస్, బాలరాజు, సుధం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.